ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, మార్చి 22, 2026 పేజీలు : 6



# గ్యాస్ కష్టాలకు చెక్

## హోటళ్లు, రెస్టారెంట్లకు ఊరటనిస్తూ కేంద్రం కీలక నిర్ణయం

ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరా నిలిచిపోయింది. ఈ యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాలతో పాటు భారత్‌పై కూడా తీవ్రంగా పడింది. ముఖ్యంగా దేశీయంగా గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో, కేంద్ర ప్రభుత్వం గతంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లపై పరిమితులు విధించి గృహావసరాలకు ప్రాధాన్యతనిచ్చింది. దీనివల్ల హోటల్, ఆతిథ్య రంగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.



# శాంతి సామరస్యాలకు ప్రతీక రంజాన్

## ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



రంజాన్ పండుగ శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించడానికి దోహదపడుతుందని పలువురు పేర్కొన్నారు. ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థన ముస్లింలు పాల్గొన్నారు. హిందువులు, ముస్లింలు పలువురు రాజకీయ నాయకులు ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవాభావాన్ని, దానగుణాన్ని పెంపొందించే పవిత్ర మాసమని అన్నారు.

# భరోసా ఒక్క ఎకరానికే!

**నేడు రైతుభరోసా నిధులు విడుదల చేయనున్న ప్రభుత్వం**

**మిగతా రైతులందరికీ ఆ తర్వాతే**

**అరకొర నిధులతో సర్కార్ హడావుడి**



రాష్ట్రంలో యాసంగి రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేయనున్నది. విడతల వారీగా పంపిణీలో భాగంగా తొలి విడతలో ఒక్క ఎకరా ఉన్న రైతులకే రూ.6వేల చొప్పున పెట్టుబడి సాయం అందించనున్నది. మిగతా విడత రైతుల్లో కొంత మందికి మరో 20 రోజుల తర్వాత రైతుభరోసా పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. రెండో విడతలో



# గ్యాస్ కష్టాలకు చెక్

రాష్ట్రాలకు 20 శాతం అదనపు గ్యాస్ కేటాయింపు

గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు అదనంగా 20 శాతం గ్యాస్ వాటాను కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం మార్చి 23 నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం సహజవాయువు శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారిక లేఖలు రాశారు.

సంక్షోభం నుంచి ఊరట: కోటా 50 శాతానికి పెంపు

తాజా పెంపుతో రాష్ట్రాలకు అందే గ్యాస్ కోటా, యుద్ధానికి ముందు ఉన్న స్థాయిలో 50 శాతానికి చేరుకుంటుందని నీరజ్ మిట్టల్ తన లేఖలో పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజలకు, వాణిజ్య రంగాలకు పెద్ద ఊరటనివ్వనుంది. అయితే, ఈ అదనపు గ్యాస్ వినియోగంలో కేంద్రం కొన్ని ఖచ్చితమైన ప్రాధాన్యతలను సూచించింది. కానీ, అదనంగా కేటాయించిన 20 శాతం గ్యాస్‌ను వినియోగంలో కొన్ని ఖచ్చితమైన ప్రాధాన్యతలను కేంద్రం స్పష్టం చేసింది.

వలస కార్మికులకు ఉద్దేశించిన 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్లను కచ్చితంగా సరఫరా చేయాలి

ముఖ్యంగా సామాన్యుల ఆహార అవసరాలకు లోటు లేకుండా ఉండేలా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, ఇండస్ట్రియల్ క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది.అలాగే, ప్రభుత్వాలు లేదా స్థానిక సంస్థలు రాయితీతో నిర్వహించే క్యాంటీన్లు, కమ్యూనిటీ కిచెన్లు, వలస కార్మికులకు ఉద్దేశించిన 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్లను కచ్చితంగా సరఫరా చేయాలని పెట్రోలియం శాఖ కార్యదర్శి మిట్టల్ తన లేఖలో స్పష్టంగా తెలిపారు.

అప్పటివరకు అమలులో

ఈ అదనపు కోటా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలదేనని తేల్చిచెప్పింది. బ్లాక్ మార్కెట్ సహా పక్కదారి పట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైనవారికి మాత్రమే ఇది అందేలా చూడాలని సూచించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ కేటాయింపులు అమలులో ఉంటాయని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలు మెరుగు పడే వరకు ఈ ప్రాధాన్యత క్రమాన్ని పాటించాలని ఆదేశించింది.

తాజా నిర్ణయంతో ముఖ్యంగా వలస కార్మికులు, మధ్యతరగతి ప్రజలకు కొంత మేర ఉపశమనం లభించే అవకాశం ఉంది. గ్యాస్ కొరతతో పరిశ్రమలు, ఐటీ కంపెనీల్లో క్యాంటీన్లు మూసివేయగా.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో హోటల్స్, రెస్టారెంట్లలో మెనూలు తగ్గించేశాయి. ఇక, ఇదే అదునుగా పలువురు దోపిడీకి తెరతీశారు. అనేక హోటల్స్, కేఫ్‌లు.. వినియోగదారుల నుంచి గ్యాస్ ఛార్జీలను అదనంగా వసూలు చేస్తున్నాయి.

# భరోసా ఒక్క ఎకరానికే!

ఎంత మందికి, ఎన్ని ఎకరాలకు పంపిణీ చేస్తారనే విషయంపై ప్రభుత్వంలో స్పష్టతలేదు. మరో విడత చివరగా పంపిణీకి నెల రోజుల గడువు విధించింది. అంటే ఏప్రిల్ నెలాఖరు వరకు మిగిలిన రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమ చేయనున్నట్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో తొలి విడతలో ఎకరం రైతులకు మినహా మిగిలిన విడతల్లో ఎప్పుడు, ఎంత మంది రైతులకు, ఎన్ని ఎకరాలకు రైతుభరోసా పంపిణీ చేస్తారనే అంశంపై ఎలాంటి స్పష్టతలేదు

ఆ మిగతా రైతులకు అసలు రైతుభరోసా పంపిణీ ఉంటుందా? లేక ఎకరం వరకే పంపిణీ చేసి మమ అనిపించేస్తారా? అన్న సందేహాలూ రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ప్రభుత్వానికి రైతులందరికీ రైతుభరోసా ఇచ్చే ఉద్దేశం ఉంటే గతంలో మాదిరిగా తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు పంపిణీ చేయొచ్చు కదా? అలా కాకుండా విడతల వారీగా పంపిణీ చేయడం, అది కూడా నెలరోజుల గడువు పెట్టడం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రైతులందరికీ రైతుభరోసా పంపిణీ చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రైతుల దృష్టి మరల్చేందుకు రైతుభరోసా ఇవ్వడం లేదనే అపవాదును తప్పించేందుకే ఈ డ్రామాకు తెరలేపిందనే విమర్శలొస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులకు 1.5 కోట్ల ఎకరాలకు రూ.9 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. కానీ, ఇందులో సగం మందికి పంపిణీ చేస్తే అదే గొప్ప అన్న చర్చలు జరుగుతున్నాయి.

అప్పుతెచ్చిన 9వేల కోట్లు ఏమయ్యాయి?

రైతుభరోసా నిధులను ఒకేసారి కాకుండా మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వం రైతుభరోసా కోసమని ఫిబ్రవరి 10న ఆర్బీఐ నుంచి ఏకంగా రూ.9వేల కోట్ల రుణం తీసుకున్నది. రుణం తీసుకొని ఇప్పటికే 40 రోజులు పూర్తవుతుంది. అయినా రైతులకు రైతుభరోసా పంపిణీ చేయలేదు. ఇప్పుడు పంపిణీ చేస్తున్న సర్కార్.. ఒకేసారి ఎందుకు పంపిణీ చేయడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ నిధుల కొరత నిజమే అయితే.. మరి రైతుభరోసా కోసమే అని అప్పుతెచ్చిన ఆ రూ.9వేల కోట్లు ఏమయ్యాయనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్బీఐ నుంచి తెచ్చిన ఆ అప్పును ప్రభుత్వ పెద్దలు తమకు ఉపయోగపడే పనులకు వినియోగించి రైతులకు కోత పెట్టారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## శాంతి సామరస్యాలకు ప్రతీక రంజాన్



సహా అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి సఖ్యతతో జీవించాలన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షల ఫలితంగా అల్లా దీవెనలతో ప్రపంచశాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అన్ని కులాలు, మతాలు సర్వస్వరం గౌరవించుకుంటూ జీవించేందుకు రంజాన్ పర్వదినం ఉపకరిస్తుందన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# డీపీతో దోచేశారు

**మాజీ డీజీపీ మనుమరాలి వాట్సాప్ డీపీ ఫొటోతో ఆమె అకౌంటెంట్‌కు సందేశం**

**1.20 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు**

**విదేశీ ఉద్యోగం పేరిట ఓ యువకుడికి రూ.10.15 లక్షలకు కుచ్చుటోపీ**

**ఓటీపీ, ఫోన్ ధ్రువీకరణ లేకుండా ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.40 లక్షల బదిలీ**

**సైబరాబాద్ పరిధిలో 3 రోజుల్లో 7 కేసులు**

**రూ.1.55 కోట్లు కాజేసిన కేటుగాళ్లు**

సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఏదో ఒక రూపంలో అమాయకులను కొల్లగొడుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త అయిన ఓ మాజీ డీజీపీ మనుమరాలికి టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు ఆమె అకౌంటెంట్‌ను బురిడీ కొట్టించి రూ.1.20 కోట్లు కాజేశారు. మరోవక్క, డబ్బు మీద అత్యాశతో కొందరు సైబర్ నేరగాళ్ల వలలో పడి తమ కష్టార్జితాన్ని పోగొట్టుకున్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలకు సంబంధించి 3 రోజుల్లో ఏడు కేసులు నమోదయ్యాయి. ఇందులో ఐదు కేసులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించినవే కావడం గమనార్హం. ఈ ఏడు కేసుల్లోని బాధితులు రూ.1.55 కోట్ల మేర పోగొట్టుకున్నారు. ఆయా కేసులకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్రముఖ వ్యాపారవేత్త, 18 కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్న ఓ మాజీ డీజీపీ మనుమరాలికి టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు రూ.1.20కోట్లు కొల్లగొట్టారు. మార్చి 13న బాధితురాలి ఫొటో డీపీగా ఉన్న నంబర్ నుంచి కంపెనీ అకౌంటెంట్ వాట్సప్‌కు సందేశం వచ్చింది.

తాను ముఖ్యమైన సమావేశంలో ఉన్నానని, తాను చెప్పిన ఖాతాకు వెంటనే రూ.1.20 కోట్లు బదిలీ చేయాలని అందులో ఉంది. మెసేజ్ తమ డైరెక్టర్ నుంచి వచ్చిందని భావించిన సదరు అకౌంటెంట్ వెంటనే రూ.1.20కోట్లు బదిలీ చేశాడు. అనంతరం, మరోసారి డబ్బు పంపాలంటూ అదే నంబర్ నుంచి మార్చి 17న మళ్లీ సందేశం వచ్చింది. అయితే, డైరెక్టర్ కార్యాలయంలోనే ఉండడంతో చెక్ అప్రూవల్ కోసం అకౌంటెంట్ ఆమెను నేరుగా సంప్రదించారు. ఈ సందర్భంగా రూ.1.20 కోట్ల విషయం ప్రస్తావించగా.. తాను ఎలాంటి సందేశం పంపలేదని బాధితురాలు చెప్పారు. దీంతో అకౌంటెంట్ తనకు వచ్చిన సందేశం, లావాదేవీ వివరాలను చూపించారు. అయితే, సైబర్ మోసాన్ని గుర్తించిన బాధితురాలు వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న సీపీ సజ్జనార్ ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు.

పెట్టుబడులు.. అధిక లాభాల పేరిట మాయ

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ఓ వ్యక్తిని టెలిగ్రామ్ యాప్‌లో గుర్తు తెలియని ఓ వ్యక్తి సంప్రదించాడు. సాండ్ పేపర్ కంపెనీ పేరుతో స్టాక్ ఫ్లూటో అనే ట్రేడింగ్ ఫ్లాట్‌ఫామ్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశపెట్టాడు. ఈ మాయలో పడిన బాధిత వ్యక్తి.. తనతో పాటు భార్య, ఇతర కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి మొత్తం రూ.30,47,000 ఆ యాప్‌లో పెట్టుబడిగా పెట్టాడు. అనంతరం యాప్ నిర్వాహకులు స్పందించకపోవడంతో మోసాన్ని గ్రహించాడు. ఇక, అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరిట హైదరాబాద్‌లోని చందానగర్ హుడా కాలనీకి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.10.15 లక్షలకు పైగా కొట్టేశారు.

20.98 లక్షలు పోగొట్టుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

ఫారెక్స్, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తాయని నమ్మబలికి సైబర్ నేరగాళ్లు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను రూ.20.98 లక్షల మేర మోసం చేశారు. హైటెక్ సిటీ ప్రాంతంలో నివాసముండే బాధిత ఐటీ ఉద్యోగికి డిసెంబరు 23న సచిన్ అనే వ్యక్తి వాట్సాప్ ద్వారా పరిచయమై ఆర్క్ ఇన్వెస్ట్ సంస్థకు చెందిన ట్రేడర్‌నని పరిచయం చేసుకున్నాడు. ఫారెక్స్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు పొందవచ్చని నమ్మించాడు. ఓ వెబ్‌సైట్ లింక్‌ను పంపి అందులో విడతల వారీగా రూ.20,98,194 పెట్టుబడులు పెట్టించాడు. వెబ్‌సైట్‌లో భారీ లాభాలు కనిపిస్తున్నా విత్ డ్రా చేసుకునే అవకాశం లేకపోవడం, అవతలి వ్యక్తులు స్పందించకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి నవంబరు 9న ఫేస్‌బుక్‌లో కనిపించిన ట్రేడింగ్ ప్రకటనను క్లిక్ చేయగా.. కె7 యాక్సిస్ సెక్యూరిటీస్ అనే వాట్సాప్ గ్రూపులో యాడ్ అయ్యారు. యాక్సిస్ బ్యాంక్ లోగోను ఉపయోగిస్తూ పెట్టుబడులపై అధికలాభాలు అందిస్తామని నమ్మించిన ఆ గ్రూపులోని వ్యక్తులు బాధితుడితో విడతల వారీగా రూ. 27.74 లక్షలు పెట్టుబడులు పెట్టించారు. ట్రేడింగ్ యాప్‌లో లక్షల్లో లాభాలు చూపిస్తూ వాటిని విత్‌డ్రా చేసుకోవాలంటే మరిన్ని డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేశారు. దీంతో బాధితుడు అసలు కంపెనీ కస్టమర్ కేర్‌ను సంప్రదించగా మోసపోయానని గ్రహించాడు.

# సోలార్ విద్యుత్ సరఫరా పనుల నిలిపివేత

## -నివాస గృహాలపై విద్యుత్ లైన్లు ఏర్పాటు ప్రజలకు ఇబ్బంది కరం

**సదాశివనగర్, మార్చి 21 (ప్రజాజ్యోతి)**

సోలార్ విద్యుత్ సరఫరా పనులను శనివారం గ్రామస్తులు అడ్డుకొని నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో నివాస గృహాలపై ఓ ప్రైవేట్ సంస్థ సోలార్ విద్యుత్ లైన్లు దౌర్జన్యంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంకాయల శిరీష-రవి మాట్లాడుతూ గ్రామ శివారులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఓ ప్రైవేట్ కంపెనీ యజమానులు గ్రామపంచాయతీ కి సమాచారం ఇవ్వకుండానే వారికి నచ్చిన విధంగా నివాస గృహాలపై నుండి విద్యుత్ స్తంభాలు,తీగలు ఏర్పాటు చేయడం ఏంటని సర్పంచ్ కు సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా విద్యుత్ సరఫరకు తీగలు ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు అభ్యంతరం తెలుపుతున్నారు. నివాస గృహాల



పైనుండి కాకుండా ఊరు అవతల నుండి స్తంభాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడే పనులు చేపడితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని సర్పంచ్ హెచ్చరించారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం

## -11 వ వార్షికోత్సవ ఉత్సవాలు,23 నుండి 25 వరకు

**సదాశివనగర్, మార్చి 21 (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి 11 వ వార్షికోత్సవం ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు. వజపల్లి గ్రామ దేవాదాయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఉత్సవాలు రేపు అనగా ఈనెల 23 వ తేదీ సోమవారం ప్రారంభమై 25 బుధవారం ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు.
ప్రతిరోజు రాత్రి రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఒగ్గు కళాబృందం చే ఒగ్గు కథ నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులు రాజరాజేశ్వర స్వామి ఉత్సవాలకు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవాదాయ కమిటీ, గ్రామ ప్రజలు తెలియజేశారు.

# గాంధారిలో ఘనంగా రంజాన్ వేడుకలు..

## భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**గాంధారి, మార్చి 21 (ప్రజాజ్యోతి)**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గాంధారి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో ముస్లిం సోదరులు వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున నుంచే ఈద్గాల వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న భక్తులు ప్రత్యేక నమాజ్ నిర్వహించారు.ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందకర వాతావరణంలో



పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి

## -శుభాకాంక్షలు తెలిపి అలై బలై తీసుకున్న మాజీ జెడ్పిటిసి
## -ముస్లిం సోదరులతో కలిసి రంజన్ ప్రార్థనలో పాల్గొన్న జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర్ రావు

**సదాశివనగర్, మార్చి 21 (ప్రజాజ్యోతి)**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర్ రావు. ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం మానవాళికి ఉన్నతమైన విలువలను నేర్పించే పవిత్ర కాలమని ఈ సందర్భంగ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని సదాశివనగర్ మండల టిఆర్ఎస్ మైనారిటీ నాయకులు దస్తగిరి. నీ పద్మాజి వాడి ఎక్స్ రోడ్ లో ఆయన నివాస గృహం నందు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు. మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే రంజాన్ ప్రత్యేకత అని వివరించారు. ఈ పవిత్ర నెల మనకు త్యాగం, సహనం, దానధర్మాలు వంటి గొప్ప లక్షణాలను గుర్తు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ పండుగ కేవలం ఒక వర్గానికి మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చే పర్వదినమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కల్వరల్ గ్రామ సర్పంచ్ నరేందర్. ఉప సర్పంచ్ గంగారెడ్డి. నాయకులు రాజి రెడ్డి. సురేందర్ రెడ్డి. ఉపాధ్యాయ సంఘం నాయకులు బాపురెడ్డి. రామ్మోహన్. ఆనంద్. అంజలి రెడ్డి. సాయికుమార్. తదితరులు పాల్గొన్నారు...



# నేరల్ తాండ బకాయి సంఘాల రికవరీపై దృష్టి

## మహిళల ప్రయోజనాలు కోల్పోకూడదని హెచ్చరిక

**గాంధారి, మార్చి 21 (ప్రజాజ్యోతి)**

జిల్లా డీఆర్డీఓ సురేందర్, జిల్లా అదనపు డీఆర్డీఓ విజయలక్ష్మి సూచనల మేరకు శనివారం గాంధారి మండలం నేరల్ తండా వందన గ్రామ సంఘంలో బకాయి పడిన స్వయం సహాయక సంఘాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, సీసీలు గొర్రె రాములు, శేఖర్ పాల్గొన్నారు.గ్రామంలో మొత్తం 20 స్వయం సహాయక సంఘాలు పనిచేస్తుండగా, అవి ప్రతి నెల పొదుపులు చేస్తూ బ్యాంకులు మరియు శ్రీనిధి ద్వారా రుణాలు పొందుతున్నాయి. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల కొంతమంది సంఘాలు పొదుపులు చేయడంలో, రుణాల చెల్లింపులో విఫలమవుతున్నట్లు అధికారులు గుర్తించారు.రుణాల చెల్లింపులో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను మహిళలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా రివాల్వింగ్ ఫండ్, బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీ, ప్రతి మహిళకు రూ.10 లక్షల వరకు లభించే ఇన్సూరెన్స్, రుణ ఇన్సూరెన్స్ వంటి కీలక సదుపాయాలు



అందకుండా పోతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో మండల సమాఖ్య సమావేశంలో గ్రామ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులకు అవగాహన కల్పిస్తూ, రుణాలను సమయానికి చెల్లించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ నెహ్రూ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు..

## భక్తి శ్రద్దలతో ముస్లింల ప్రార్థనలు

**నాగిరెడ్డిపేట్,మార్చి21(ప్రజాజ్యోతి):**

రంజాన్ పర్వదినాన్నిపురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మండల కేంద్రంలోని ఈద్గా



వద్ద పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.రంజాన్ పండుగ ద్వారా సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.



# ఎండకాలాన్ని ముందుగానే అంచనా వేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## – క్యాసం పల్లి తండాలో నూతన బోర్ ఏర్పాటు

**కామారెడ్డి రూరల్ మార్చి 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండాలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన బోర్ వేయించడం ద్వారా మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాబోయే ఎండకాలంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యగా ఈ బోర్ ఏర్పాటు చేయించడం విశేషం.

గ్రామంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందుబాటులో ఉండాలని, ఎండాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా తండా ప్రాంతాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉండటాన్ని గుర్తించి, ప్రజలకు ఉపశమనం కలిగించే దిశగా ఈ చర్యలు తీసుకోవడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగిస్తోంది.

సర్పంచ్ పదవిని చేపట్టిన మూడు నాలుగు నెలల వ్యవధిలోనే భూక్య శ్రీనివాస్ గ్రామ అభివృద్ధిపై తనదైన ముద్ర వేసుకుంటున్నారు. రహదారులు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలపై దృష్టి సారిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ప్రతి సమస్యను సమయానికి పరిష్కరించే లక్ష్యంతో గ్రామ ప్రజలతో నిత్యం మమేకమై పనిచేస్తున్నారు.

ఈ నూతన బోర్ ఏర్పాటు కార్యక్రమం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉండటంతో వారు సర్పంచ్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "తక్కువ సమయంలోనే గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి అమలు చేస్తున్న సర్పంచ్ భూక్య శ్రీనివాస్ గారి సేవలు అభినందనీయం. ఇలాగే ముందుకు



సాగుతూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి" అని కోరుకున్నారు.

గ్రామ ప్రజలు కూడా సర్పంచ్ గారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విస్లావత్ సంధ్య గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ గారికి అభినందనలు తెలిపారు.

# బ్రాహ్మణపల్లిలో కుస్తీ పోటీలు

## శివరాం నాయక్ విజయం




**గాంధారి, మార్చి 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం బ్రాహ్మణపల్లిలో శనివారం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీలలో పెట్ సంగం చెందిన గబ్బర్ సింగ్ కుమారుడు శివరాం నాయక్ తుది పోటీలో విజయం సాధించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. బ్రాహ్మణపల్లి మరియు పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పోటీలను ఆసక్తిగా వీక్షించారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగడంతో ప్రేక్షకులు హర్షధ్వానాలతో క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గాంధారి పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల ఎంవైఎఫ్ అధ్యక్షుడు బస్సీ నరేందర్‌తో పాటు ఇతర నాయకులు, గ్రామ ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాసంపల్లి గ్రామంలో నూతన బోరు బిగింపు



**కామారెడ్డి రూరల్ మార్చి 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలో ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నూతన బోరును త్రవ్వించి, బోరు మోటర్ బిగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎండాకాలంలో తాగునీటి కొరత రాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి స్పందించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ చర్యతో క్యాసం పల్లి గ్రామంలో ఎండాకాలంలో నీటి సమస్యలు తగ్గే అవకాశముందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆయిల్ పామ్ అవగాహన కోసం రైతుల బయలుదేరు

## –నర్మేటలో ఫ్యాక్టరీ సందర్శన

**కామారెడ్డి రూరల్, మార్చి 21 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుండి ఉత్సాహభరితంగా రైతులు ప్రజా పాలన రైతు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామానికి బయలుదేరారు. నర్మేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో మండలంలోని ఏఈఓల ఆధ్వర్యంలో రైతులను ఈ పర్యటనకు తీసుకెళ్లినట్లు ఏఈఓ దేవేంద్ర తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విధానం, ఫ్యాక్టరీ పనితీరు, రైతులకు లభించే లాభాలు, మార్కెట్ అవకాశాలు వంటి అంశాలపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట భవిష్యత్‌లో రైతులకు మంచి ఆదాయ వనరుగా మారే అవకాశముందని అధికారులు వివరించారు. నీటి వనరులు సక్రమంగా ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా రైతులు దీర్ఘకాలికంగా లాభాలు పొందవచ్చని సూచించారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మొక్కల నాటకం నుండి దిగుబడి వరకు అనుసరించాల్సిన విధానాలను కూడా రైతులకు వివరించారు. ఈ పర్యటనలో కామారెడ్డి మండలంలోని వడ్లూరు, ఇస్రోజీవాడి, సరంపల్లి, టేక్రియాల్ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రైతులు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించి, యంత్రాంగం పనితీరును పరిశీలించి, తమ సందేహాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇస్రోజీవాడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, వడ్లూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లూరు భూమయ్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, కొత్త పంటలపై అవగాహన పెంపొందించడానికి సహాయపడతాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు రైతులకు కొత్త అవకాశాలను పరిచయం చేస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

# పేదల బడ్జెట్... సంక్షేమ పథకాలకే ప్రాధాన్యం

## మేల్దే లక్ష్మన్

**గాంధారి, మార్చి 21(ప్రజాజ్యోతి )**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదల పక్షాన నిలిచిందని కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు మేల్దే లక్ష్మన్ పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఉచిత కరెంట్, ఫ్రీ బస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. జూన్ 2 నుంచి రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందించాలనే నిర్ణయం పేదలకు వరంలాంటిదని అన్నారు. గతంలో భూమి ఉన్న వారికి మాత్రమే బీమా పరిమితమైందని, ప్రస్తుతం ఇందిరమ్మ భరోసా ద్వారా ప్రతి పేద కుటుంబానికి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ చర్యలతో పేదలపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## – ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి శుభాకాంక్షలు తెలిపిన కాచాపూర్, ఇసనపల్లి గ్రామ సర్పంచులు

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 21,భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

రంజాన్ పండగను పురస్కరించుకొని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ నివాసంలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలను





అందించి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాచాపూర్ గ్రామ మాజీ ఎంపీపీ సుదర్శన్, గ్రామ సర్పంచ్ జ్యోతి సంతోష్ గౌడ్, ఉప సర్పంచ్ దశరథం, వార్డు మెంబర్లు, ఇస్సన్నపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగౌడ్, మాజీ సర్పంచ్ గుడిసె రాములు, తిరుమల స్వామి తదితరులు పాల్గొని, పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# లింగాయపల్లి హనుమాన్ ఆలయానికి నూతన కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి రూరల్ మార్చి 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం లింగాయపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయ కమిటీకి నూతన కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ గౌరవ అధ్యక్షులు బొర్రెడ్డి అంజలి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా అధ్యక్షుడిగా తోట లింగం, ఉపాధ్యక్షులుగా కూర వినయ్ కుమార్ మరియు చిన్న తోట భూపతి, ప్రధాన కార్యదర్శిగా దేమే రవి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా కిషన్ గౌడ్, చిన్న తోట రాజ్యం, డాక్టర్ మల్లేశం, సోమిశెట్టి రాజలింగం, పార్శ బోయిన స్వామి బాధ్యతలు స్వీకరించారు. కోశాధికారిగా తోట భూపతి నియమితులయ్యారు.

అలాగే సలహాదారులుగా బొర్రెడ్డి భైరవరెడ్డి, గాలి నారాయణ, చిన్న తోట లింగం, సోమిశెట్టి రమేష్, దుమల శ్యామ్, సోమిశెట్టి మల్లేశం, బొర్రెడ్డి మల్లారెడ్డి, తోట రమేష్, సోమిశెట్టి నరేందర్ తదితరులు నియమితులయ్యారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పండుగలను ఘనంగా నిర్వహించడం తమ ప్రధాన లక్ష్యమని కమిటీ సభ్యులు తెలిపారు.



ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బొర్రెడ్డి అంజలి రెడ్డి మాట్లాడుతూ, అందరి సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మసానిపల్లిలో ఘనంగా కుస్తీపోటీలు

**నాగిరెడ్డిపేట్, మార్చి21(ప్రజాజ్యోతి):**

ఉగాది పండుగ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని మాసానిపల్లి గ్రామంలో మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు.ఈ కుస్తీ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి.ఈ పోటీలను వీక్షించేందుకు భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. కుస్తీ పోటీల్లో బిచ్కుంద, పిట్లం,బీదర్,ఖానాపూర్, నారాయణఖేడ్,జహీరాబాద్ పరిసర గ్రామాలకు చెందిన మల్లయోధులు పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు.ఈ పోటీలను పురస్కరించుకొని నిర్వాహకులు మల్లయోధుల స్థాయిని బట్టి రూ.10 నుంచి రూ.1500ల వరకు ప్రోత్సాహకాలతో పోటీలు నిర్వహించారు. చివరగా నిర్వహించిన రూ.1500 పోటీల్లో ఉస్మానియా యూనివర్సిటీ కి చెందిన జాదో చరణ్ విజేతగా నిలిచినట్లు గ్రామస్తులు తెలిపారు.మత్తడి పోచమ్మ జాతర సందర్భంగా కొన్ని ఏండ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ పోటీలను వీక్షించడానికి చిన్నా,పెద్ద భేదం లేకుండా భారీ ఎత్తున జనం తరలివచ్చారు.ఈ కుస్తీ పోటీల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# అదుపుతప్పి ఆటో బోల్తా

## -చిన్నారులకు స్వల్ప గాయాలు
## -చిన్నారులను ఆస్పత్రికి తరలింపు

**సదాశివనగర్, మార్చి 21 (ప్రజాజ్యోతి)**

అదుపుతప్పి ఆటో బోల్తా చెందినట్లు సదాశివనగర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్సై పుష్పరాజ్. తెలిపిన వివరాల ప్రకారం కల్వరాల్ గ్రామానికి చెందిన ముస్లిం కుటుంబ సభ్యులు రంజాన్ పండుగ సందర్భంగా కామారెడ్డి కి వెళుతుండగా శనివారం ఉదయం సుమారు 07:30 సమయంలో సదాశివ నగర్ లక్ష గార్డెన్ సమీపంలో అదుపుతప్పి ప్రమాదానికి గురైంది టా 16 ఖా 3004 గల ఆటో కాల్వరాల్ గ్రామం నుండి కామారెడ్డి కి వెళుతుండగా అదుపుతప్పి బోల్తాపడ గా ఇద్దరు చిన్నారులకు గాయాలు కాగా ఒక చిన్న బాలుడికి స్వల్ప గాయాలు అయ్యాయి గాయపడిన వారిని వెంటనే హైవే అంబులెన్స్ ద్వారా కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది ప్రమాదానికి గురైన ఆటో డ్రైవర్ సోయల్. ఈయన కల్వారాల్ గ్రామానికి చెందిన వ్యక్తి మరింత సమాచారం తెలియాల్సి ఉంది అని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు.





# గుజ్జుల్ తాండలో ఆధ్యాత్మిక జోష్...

## ఘనంగా మహారాజ్‌ల దీక్ష విరమణ

**గాంధారి, మార్చి 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గుజ్జుల్ తాండలో శనివారం భక్తి పరవశం వెల్లివిరిసింది. శ్రీ జగదంబా దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావు మహారాజ్‌కు మాలధారణ చేసిన మహారాజ్‌లు దీక్షను భక్తిశ్రద్ధలతో నిర్వహించి ఘనంగా విరమించారు.ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. మహారాజ్‌లు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అగ్ని గుండంలో భోగ్ బండారు సమర్పించారు. అనంతరం హారతులు ఇచ్చి భక్తి గీతాలు ఆలపిస్తూ దీక్ష విరమణ చేపట్టారు. దీక్షల్లో భాగంగా భిక్ష కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీలర్ హేమ్ సింగ్ మహారాజ్, పిస్కూల్ గుట్ట దేవిసింగ్ మహారాజ్, పిస్కూల్ గుట్ట సర్పంచ్ రేనాబాయ్-రాములు మహారాజ్, ప్రకాష్ మహారాజ్, రామ్ కిషన్ మహారాజ్‌తో పాటు పరిసర ప్రాంతాల మహారాజ్‌లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహారాజ్‌లు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు.



# కామారెడ్డి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా రవితేజ గౌడ్ నియామకం



**కామారెడ్డి రూరల్ మార్చి 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి: జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కీలక బాధ్యతలలో భాగంగా జిల్లా కార్యదర్శిగా మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్ నియమితులయ్యారు. ఈ నియామకంతో పార్టీ కార్యకర్తల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ రవితేజ గౌడ్ తనపై విశ్వాసం ఉంచి ఈ ముఖ్య బాధ్యతలను అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు పార్టీ ఉన్నత నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తానని పేర్కొన్నారు.ఈ నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తూ రవితేజ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగాది పురస్కారాల్లో దక్షిణ కాశీ ప్రధాన అర్చకులు

## - కొడకండ్ల రామగిరి శర్మకు దక్కిన పురస్కారం



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 21, బిక్కనూరు (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భాష సంస్కృతిక శాఖ, దేవాదాయ శాఖల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో అధికారికంగా నిర్వహించే, వేద పండితుల ఉగాది పురస్కారాలకు గాను కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ అనువంశిక అర్చకులు కొడగండ్ల రామగిరి శర్మకు ప్రభుత్వం ఉగాది పురస్కారాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీధర్, ఆలయ చైర్మన్ లింబాద్రి, ప్రజా ప్రతినిధులు రామగిరి శర్మ ఆలయానికి అందించిన సేవలకు గాను, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పురస్కారాన్ని ఇవ్వడం చాలా గర్వంగా ఉంది అని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదవశత్తు పోచారం కాలువలో పడి యువకుడి మృతి

**నాగిరెడ్డిపేట్, మార్చి21(ప్రజాజ్యోతి):**

ప్రమాదవశత్తు పోచారం కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన శగారి భూదేవి,శంకర్ గౌడ్ ల పెద్ద కుమారుడు శ్రీధర్ గౌడ్(33) తిమ్మాయిపల్లి గ్రామం నుంచి శుక్రవారం మధ్యాహ్నం గోపాల్ పేట్ లో జరుగుతున్న ఉగాది జాతరకు వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్ళాడని తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని మొబైల్ ఫోన్ కు కాల్ చేయగా అందుబాటులో లేకపోయిందని శనివారం ఉదయం పోచారం గ్రామస్తులకు పోచారం ద్యాంవద్ద గుర్తుతెలియని మొబైల్ ఫోన్ ను లభించినట్టు సమాచారం అందించడంతో,కుటుంబ సభ్యులు పోచారం ప్రధాన కాలవద్దకు చేరుకొని కాలువలో గాలించిన లభించకపోవడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారని, దింతో సంఘటన స్థలానికి అగ్నిమాపక సంబంధి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభించిందని,ప్రమాదవశత్తు కాలుజారి నీటిలో పడడంతో ఈతరాక,ఊపిరాడక మృతి చెందినట్లు తల్లి భూదేవి ఫిర్యాదులో పేర్కొన్నారు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రామడుగులో రంజాన్ పండుగ

ధర్పల్లి :మార్చి/ 21 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని రామడుగు గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రార్థన మందిరం వద్ద ప్రత్యేక ప్రార్థనలు.చేసి రంజాన్ పండుగ సందర్భంగా నమాజ్ చేసి పాడి, పంటల, తో చల్లగా ఉండాలనిఫిత్రా జకాత్ (పూట గోధుమలు లేదా సొమ్ము దానం) చేసి పేదలను పండుగ ఆనందంలో చేర్చుకుంటారు.ఈద్గాహ్ లేదా మసీదుల్లో సామూహిక పండుగ నమాజు (ఐదు సార్లు ప్రార్థనలు) చేస్తారు.పండుగ రోజు కార్యక్రమాలునమాజు తర్వాత 'ఈద్ ముబారక్' చెప్పుకుంటూ ఆలింగనాలు చేసుకుంటారు. తక్బీర్ (స్తుతి) పలికేస్తూ ఒక దారి వెళ్లి ఇంకో దారి లొ తిరిగి వస్తారు. ఫిరానీ, షీర్ఖుర్మా, ఖర్జూర పండ్లు వంటి తీపి వంటకాలు పంచుకుంటారు.రంజాన్ మాసం నియమాలురోజా అ(ఉదయం నుంచి సాయంత్రం ఉపవాసం) పాటిస్తూ చెడు ఆలోచనలు, అసత్యాలు, గొడవలు మానేస్తారు. ఐదుసార్లు నమాజు, దానధర్మాలు చేస్తారు. ఇఫ్తార్ సమయంలో ఖురాన్ పారాయణం చేస్తారు.

ఈదుల్ అద్హా (బక్రీద్) పండుగ త్యాగానికి, భక్తికి ప్రతీకగా ముస్లింలు జరుపుకుంటారు, ఈ ఇబ్రహీం ప్రవక్త ఆజ్ఞాపాలన పాటించిన సంఘటనను గుర్తుచేస్తుంది. ఇస్లామిక్ క్యాలెండర్‌లో జుల్ హజ్జా నెల 10వ తేదీ నుంచి మూడు రోజులు జరుగుతుంది.ప్రధాన ఆచారాలుఉదయం స్నానం చేసి కొత్త బట్టలు ధరించి, తక్బీర్ పలికేస్తూ ఈద్గాహ్ లేదా మసీదుల్లో పండుగ నమాజు చేస్తారురంజాన్ పండగ ఇస్లామిక్ చంద్ర క్యాలెండర్‌లో తొమ్మిదవ నెలగా జరిగే పవిత్ర ఉపవాస మాసం ముగింపును ఆచరించే పండుగ. 2026లో తెలుగు రాష్ట్రాల్లో ఈద్-ఉల్-ఫిత్ర్ (రంజాన్ పండుగ) మార్చి 21న జరుగుతోంది, శవ్వాల్ నెల చంద్రుడు కనిపించకపోవడంతో.రంజాన్ అంటే ఏమిటిఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రంజాన్ నెలలో ఖురాన్ వెల్లడైనప్పటికీ, యుక్తవయస్కులు (పురుషులు, మహిళలు) తెల్లవారుజాము నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం (రోజా) పాటిస్తారు. ఇది 29 లేదా 30 రోజులు ఉంటుంది, చంద్రుని ఆధారంగా. ఉపవాసం ఆకలి నియంత్రణతో పాటు మనసు శుద్ధి, చెడు అలవాట్లు వద్దు, దానధర్మాలు చేయడానికి సహాయపడుతుంది.ఈ ఏడాది తేదీలుపవిత్ర రంజాన్ మాసం శుక్రవారంతో ముగిసి, మార్చి 21, 2026 శనివారం రంజాన్ పండుగ జరుగుతుంది. డెక్కన్ ముస్లిం ఉలేమా కౌన్సిల్ ప్రకటన ప్రకారం భారత్‌లో చంద్రుడు కనిపించకపోవడంతో 30 రోజుల ఉపవాసం పూర్తయింది.ఆచారాలుపండుగ కొత్త బట్టలు ధరించి, ఈద్గాహ్ లో పండుగ నమాజు చేస్తారు. తర్వాత ఒకరికొకరు 'ఈద్ ముబారక్' చెప్పుకుంటారు, జకాత్ (దానం) చేస్తారు. పేదలు, ధనికులు సమానంగా భక్తితో జరుపుకుంటారు.



రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫిత్ర్)లో ముస్లింలు ఉపవాస దీక్ష ముగింపును భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.పేద-ధనిక తేడా లేకుండా అందరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమాజు చేస్తారు.ప్రధాన ఆచారాలుఉదయం తలంటు స్నానం చేసి, అత్తరు, సుర్మలు పూసుకుని శుభ్రంగా సిద్ధమవుతారు.ఫిత్రా జకాత్ (పూట గోధుమలు లేదా సొమ్ము దానం) చేసి పేదలను పండుగ ఆనందంలో చేర్చుకుంటారు.ఈద్గాహ్ లేదా మసీదుల్లో సామూహిక పండుగ నమాజు (ఐదు సార్లు ప్రార్థనలు) చేస్తారు.పండుగ రోజు కార్యక్రమాలునమాజు తర్వాత 'ఈద్ ముబారక్' చెప్పుకుంటూ ఆలింగనాలు చేసుకుంటారు. తక్బీర్ (స్తుతి) పలికేస్తూ ఒక దారి వెళ్లి వేరే దారి తిరిగి వస్తారు. ఫిరానీ, షీర్ఖుర్మా, ఖర్జూర పండ్లు వంటి తీపి వంటకాలు పంచుకుంటారు.రంజాన్ మాసం నియమాలురోజా (ఉదయం నుంచి సాయంత్రం ఉపవాసం) పాటిస్తూ చెడు ఆలోచనలు, అసత్యాలు, గొడవలు మానేస్తారు. ఐదుసార్లు నమాజు, దానధర్మాలు చేస్తారు. ఇఫ్తార్ సమయంలో ఖురాన్ పారాయణం చేస్తారు.

ఈదుల్ అద్హా (బక్రీద్) పండుగ త్యాగానికి, భక్తికి ప్రతీకగా ముస్లింలు జరుపుకుంటారు, ఇబ్రహీం ప్రవక్త ఆజ్ఞాపాలన పాటించిన సంఘటనను గుర్తుచేస్తుంది. ఇస్లామిక్ క్యాలెండర్‌లో జుల్ హజ్జా నెల 10వ తేదీ నుంచి మూడు రోజులు జరుగుతుంది.ప్రధాన ఆచారాలుఉదయం స్నానం చేసి కొత్త బట్టలు ధరించి, తక్బీర్ పలికేస్తూ ఈద్గాహ్ లేదా మసీదుల్లో పండుగ నమాజు చేస్తారు.నమాజు తర్వాత ఖుర్బానీ (గొర్రె, మేక, త్యాగం చేస్తారు.మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి, పేదలకు, బంధువులకు, కుటుంబానికి పంచుకుంటారు.ఇతర సంప్రదాయాలుఆర్థికంగా సామర్థ్యం ఉన్నవారు ఒకే జంతువును, మిగిలినవారు ఏడుగురు కలిసి త్యాగం చేస్తారు. హజ్ తీర్థయాత్రలు ఈ సమయంలో మక్కాలో జరుగుతాయి. పండుగ సందర్భంగా దానధర్మాలు, పరస్పర శుభాకాంక్షలు పలుకుంటారు.

ముస్లిం సోదరుల పెద్ద మనుషులు...హామధు హుస్సేన్, అబ్దుల్ రెహమాన్, శంషుద్దీన్ఓ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి



నిజామాబాద్ రూరల్: మార్చ్, 21 (ప్రజా జ్యోతి )

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో భాగంగా ఇటీవల డీసీసీ కార్యకవర్గంలో ప్రధాన కార్యదర్శిగా నియమితులైన అప్పల రాజన్న శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జక్రాన్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లిన అప్పల రాజన్న, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన రాజన్నను ఎమ్మెల్యే అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

అనంతరం ప్రాంతీయ రాజకీయ పరిస్థితులు, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమణారెడ్డి, కేశపల్లి రవికుమార్, ప్రశాంత్, శ్రీధర్, వినోద్, పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి మండలం లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు



ఇందల్వాయి మార్చ్ 21,(ప్రజా జ్యోతి.)

ఇందల్వాయి మండల కేంద్రంలోని ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఈద్గా వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేసిన అనంతరం వారిని కలిసి ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు.ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు.సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం,ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు ఐక్యతతో ఉండి దేశం కొరకు ముల్సాబ్ దేశ శాంతి కొరకు ప్రార్థనలు కొనసాగించారు సోదర భేదాభిప్రాయాలు లేకుండా సోదర భావంతో అందరిలో కలిసిపోవాలని పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖురేషి కాజా బాషా తాజుద్దీన్ షేక్ హుస్సేన్ కరీం నూరు నయీమ్ భాయ్ ఫయుం భాయ్. తదితరులు పాల్గొన్నారు

## కొనసాంద్రం లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

కమ్మర్ పల్లి మార్చ్ 21,ప్రజా జ్యోతి.

కమ్మర్ పల్లి మండలం లోని కోనశంద్రం గ్రామంలో ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఈద్గా వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేసిన అనంతరం వారిని కలిసి ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బెజ్జరం రాకేష్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు.సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం,ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.



# ఉగాది పండుగ అయిపోయింది తెల్లారితే రంజాన్ పండుగ మధ్యలో దొంగతనం

ధర్పల్లి :మార్చి) 21 (ప్రజా జ్యోతి)

ధర్పల్లి మండల్ రేకులపల్లి గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం 9 ఇళ్లలో ఓ కిరాణా షాపులో దోపిడి అర్ధరాత్రి దాటంగానే దొంగలు దొంగతనం మొదలుపెట్టినట్టు తెలుస్తుంది ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో అర్ధరాత్రి దొంగతనం జరిగింది సుమారు తొమ్మిది ఇల్లు ఒక కిరణ్ షాప్ లక్ష్యంగా చేసుకొని జరిపిన దొంగతనం దొంగలకు బంగారు డబ్బు మాత్రమే కాకుండా చీరలు పప్పులు వంటివి దోసుకున్నట్టు తెలుస్తుంది

ఈ సంఘటనతో గ్రామస్తులు బయందోళనకు గురయ్యారు ఒకటి కాదు రెండు కాదు పది తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారంటే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది పెట్రోలింగ్ ఉదృతం చేస్తే తప్ప దొంగలు దొరకరంటున్నారు స్థానికులు ఇకనైనా పోలీసులు మా ఊరి పై రాత్రిపూట కన్నేసి ఉంచాలని కోరుతున్నారూ ఈ సంఘటన జరిగి ఇంతసేపు అయిన తర్వాత కూడా పోలీసులు రాకపోవడం ఎంతో బాధాకరం ఇక రాత్రుళ్ళు దొంగతనం ఇళ్లలో జరగకూడదనుకుంటే పోలీసులపైనే కాకుండా ఊరు



గ్రామస్తులు కూడా శ్రద్ధ పెట్టి గస్తీ దళాలు ఏర్పాటు చేసుకొని సొంత గ్రామాన్ని ఎవరిది వారు రక్షించుకోవాలని కోరుతున్నారు

ఎంత దొంగతనం జరిగింది మొత్తం ఎంత ఆస్తి నష్టం అయినట్టు ఇక పోలీసులు తేల్చాల్సి ఉంది

# ఘనంగా రంజాన్ వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ప్రవీణ్

రామారెడ్డి మార్చ్ 21(ప్రజాజ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు నెల రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో పండగ వాతావరణంతో ఆధ్యాత్మిక భక్తి భావం తో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ మాట్లాడుతూ రంజాన్ పండగ ద్వారా సోదరభావం, పరస్పర గౌరవం,ఆత్మీయత అనుబంధం కలిగి ఉంటుందని ఒకరికొకరు పరస్పర సహకారంతో కలిసికట్టుగా సహకరించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, సోదరులు గ్రామ ప్రథమ పౌరుడు ప్రవీణ్ కు ఉప సర్పంచ్ నవీన్ లకు ఆత్మీయతతో ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# మంచి సేవలకు గుర్తింపు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

రుద్రూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ గా నియామకమైన కర్క అశోక్ కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియామకమైన పత్తి రాముకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇరువురు కాంగ్రెస్ పార్టీలో మంచి సేవలు చేసినందుకు వారికి మంచి గుర్తింపు రావడం గర్వకారణం అని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, మాజీ జడ్పిటీసి నారోజి గంగారాం, పట్టేపు రాములు, మంత్రి గంగారాం, నాయకులు తోట సంగయ్య, కుర్మాజీ సాయిలు, అడప శంకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి కుటుంబాన్ని పరామర్శించిన నాగేష్ రెడ్డి

ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) మార్చ్. 21

ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామ సర్పంచ్ భర్త మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి. ఇటీవల హత్యకు గురై మరణించిన ధర్పల్లి మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి వారి కుటుంబాన్ని పరామర్శించిన నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్పల్లి నాగేష్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి ఏసిపి తో ఫోన్లో మాట్లాడుతూ ఈ హత్య చేసిన వారు ఎంతటి వారైనా చెత్త పర్యంగా చర్య తీసుకోవాలని ఆయన ఏసీబీ తో మాట్లాడారు. అనంతరం వారి కుటుంబానికి పార్టీ అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు ఆయన వెంట పార్టీ కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు



# మైనార్టీ సోదరులకు తేనేటి విందు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రూర్ గ్రామ సర్పంచ్ సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఈద్ మీలాప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ పండుగను జరుపుకున్న మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి తేనేటి విందును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, ఉపసర్పంచ్ నిస్సార్ కాద్రి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్కా అశోక్, వార్డు సభ్యులు పోశెట్టి, బక్క శివకుమార్, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పోతురాజు లింగం, మేక వెంకన్న, పార్వతీ ప్రవీణ్, వడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ వేడుకల్లో ముఖ్యులు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ఈద్ మీలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి తేనేటి విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, నాయకులు తోట సంగయ్య, అక్కపల్లి నాగేందర్, మాజీ జడ్పిటీసి నారోజీ గంగారాం, పార్వతి ప్రవీణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భార్య మరణాన్ని తట్టుకోలేక.. ఎస్సై ఆత్మహత్య

**ఐదు రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరిగా**

**దంపతుల బలవన్మరణం..**

**అనాథలుగా మిగిలిన వారి ఇద్దరు కుమారులు**

ఆయనో పోలీసు.. విధి నిర్వహణలో భాగంగా ఆయన ఎన్నో నేరాలు, ఘోరాలను చూసి ఉంటారు. అయితేనేం.. తన జీవితంలో సగమైన భార్య ఆత్మహత్య చేసుకోవడాన్ని మాత్రం తట్టుకోలేకపోయారు. భార్య లేని లోకంలో ఉండలేక.. ఆమె తనని వదిలి వెళ్లి రోజులు గడవకముందే ఆత్మహత్య చేసుకొని తాను ఈ లోకాన్ని వీడారు. ఐదు రోజుల క్రితం భార్యను కోల్పోయిన కరీంనగర్ టూటౌన్ ఎస్సై దేశ్ చంద్రశేఖర్ (37) శనివారం బలవన్మరణానికి పాల్పడ్డారు. రోజుల వ్యవధిలో ఎస్సై దంపతులు ఆత్మహత్య చేసుకోగా.. వారి కుమారులిద్దరూ ఇప్పుడు అనాథలుగా మిగిలారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సీతంపేటకు చెందిన తెడ్ల దివ్య(32), భూపాలపల్లికి చెందిన దేశ్ చంద్రశేఖర్‌కు 2016లో వివాహమైంది. వీరికి అశ్వత్థామ(10), అభిమన్యు (6) అనే కుమారులు ఉన్నారు. కరీంనగర్ టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న చంద్రశేఖర్.. కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్‌లో తన భార్యాపిల్లలతో కలిసి నివాసముంటున్నారు. అయితే, ఈ నెల 17న చంద్రశేఖర్ డ్యూటీకి, పిల్లలు పాఠశాలకు వెళ్లిన తర్వాత.. దివ్య కడుపునొప్పి తాళలేక గన్నేరుపప్పు తిని ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో 18వ తేదీన దివ్య అంత్యక్రియలకు ఆమె స్వగ్రామం సీతంపేటలో కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేశారు.

# ఉచిత మెగా ఆరోగ్య శిబిరం -- ప్రజల ఆరోగ్యానికి పెద్ద ఎత్తున సేవలు

**మెండోరా: మార్చి/ 21 (ప్రజా జ్యోతి ):**

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెండోరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 23వ తేదీ (సోమవారం)న ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నారు.

ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించనున్నారు. ముఖ్యంగా స్త్రీల వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్యులు, కంటి వైద్యులు, ఎముకల నిపుణులు, పంటి వైద్యులు, జనరల్ మెడిసిన్ నిపుణులు అందుబాటులో ఉండనున్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు దగ్గర్లోనే నిపుణ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్య అధికారులు డాక్టర్ స్వాతి వినూత్న తెలిపారు.మెండోరా మండల పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# మెండోరా మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**మెండోరా :మార్చ్ /21 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల వ్యాప్తంగా శనివారం ఈద్-ఉల్-ఫితర్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం సోదరులు భక్తి, ఆనందాల మధ్య పండుగను జరుపుకున్నారు.ఉదయం వేళ మండలంలోని ఈద్గా వద్ద సామూహిక నమాజ్ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ “ఈద్ ముబారక్” అంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పండుగ సందర్భంగా చిన్నారులు కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా కనిపించారు. గ్రామాలు, వీధులు సందడితో కళకళలాడగా, పరస్పర స్నేహభావం, సౌభ్రాతృత్వం ప్రతిబింబించాయి.

# వేసవికాలంలో ఇంటి తాళం జాగ్రత్త అపరిచితులను చేర తీయొద్దు ఇందల్వాయి ఎస్సై

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మార్చ్. 21**



ఇందల్వాయి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల వారికి సూచన వేసవికాలం లో దొంగతనాల అవకాశాలు ఎక్కువగా ఉండే కారణంగా గ్రామ ప్రజలందరికీ దండోరా ద్వారా హెచ్చరిక తెలియజేయగలరు. ఊరికి వెళ్లే సమయంలో మీ ఇంటి తాళం జాగ్రత్త చుట్టాల ప్రయాణం వెళ్ళినప్పుడు మీ తాళాలు జాగ్రత్త వేసుకుని వెళ్లాలని ఇందల్వాయి ఎస్సై సూచించారు. అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు కోరారు. అపరిచితులను ఇంట్లోకి అనుమతించవద్దు ఎలాంటి అనుమానాస్పదంగా కనిపించిన వెంపడే 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఇంగల్వాయి ఎస్సై కోరారు. ప్రతి గ్రామంలో ప్రతి గ్రామ సర్పంచ్ దండల ద్వారా మీ ప్రజలకు తెలియజేయాలని ఎస్సై తెలియజేయడమైన